
# పదచదరంగం

కూర్పు : సుశ్రీ.



## ఆధారములు

### అడ్డము

1. హనుమంతుడు, దీర్ఘము పోయింది. చివరి రెండు అక్షరాలకి 'త' చేరిస్తే 'స్త్రీ'. (3)
4. దోమ కుత్తుకజొచ్చెనని తెనాలి రామకృష్ణుడు పూరించిన పద్యములోని వీటి సమూహములో ఒకటి. "లావొక్కింతయు లేదు ..." అని హరికి మొరపెట్టుకున్న జీవి. (4)
6. తాంబూలాలు ఇచ్చుకోవడమంటే ఇది తీసుకున్నట్లే. (4)
7. ఎడారి మొక్కల ఆకులకు ఇది ఎక్కువ, దళసరి వంటిది. అస్తవ్యస్తముగా (3)
8. గుజ్జుములు (4)
11. కొబ్బరి, వేరుశనగ నూనెను సేకరించుటకు ఎద్దులు నడువగా నడుపబడే యంత్రము (3)
12. 'డ' కు కొమ్ము, 'త' కు దీర్ఘము, 'మ' కు గుడి, 'ర' కు ఏత్వములకు తుదిలో చేరిన 'మ'; అర్థరహిత పదము (5)
15. తగాదా, అన్నిటికి కలహాల్ని లేవనెత్తేవాడిని --కోరు అనడం మామూలే కదా! (2)
16. మిధ్యానుభవానికి చక్కని ఉదాహరణ; '--- కల్లలు కాదటో అని అన్నాడో కవి (3)
17. 'సరిగమపదని'లో అపసవ్యముగా చివరి రెండు అక్షరములు. (2)
18. 'కలిమి' కాదు, 'కలి'పోయి 'లే'చొచ్చె! (2)
19. మందుల దుకాణము, అస్తవ్యస్తముగా (4)
20. ఈ మంచము మీద పడుకోవడం ఇప్పుడు కష్టమే (3)

### నిలువు

1. చక్కగా పని చేసేవాడు. (5)
2. అక్షరము, రంగు (3)
3. 'యశోదని' లో 'శో' పోయి చిందరవందరైంది(3)
5. 'మారణము'లో యుద్ధము. (3)
8. అడ్డము ఒకటిలోని రామభక్తుడే! (3)
9. ఒక పుణ్యక్షేత్రము తలక్రిందులుగా (2)
10. ఇవి పెట్టిన పుట్టలు పాములు ఆక్రమిస్తాయి. క్రింద నుండి పైకి (3)
11. 'తినగా తినగా ఇవి చేదెక్కాయని అనడం' పరిపాటి (3)
13. సూర్యబింబాన్ని తాక గలవా? (4)
14. 'తళతళ' లాగానే, మెరిసేవాటిని ఇలా కూడా అంటారు. (4)
15. 'పేని కోపము పెదవికి చేటు' అంటారు (4)
17. మహమ్మదీయుల పెళ్ళి (2)

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ జూన్ 15.